MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 17-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# నగరంలో నకిలీ మద్యం విక్రయం

**ఆబ్కారీ దాడులతో వెలుగులోకి..**
**కల్తీ మద్యంతో ఆరోగ్యానికి ముప్పంటున్న వైద్యనిపుణులు**

నగరంలో జోరుగా నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న ఒక బార్ యాజమాన్యం నకిలీ మద్యం విక్రయిస్తూ పట్టుబడిన విషయం మరవక ముందే తాజాగా రాజేంద్రనగర్, కాటేదాన్‌లో మరో నకిలీ మద్యం సరఫరా ముఠా గుట్టును ఆబ్కారీ పోలీసులు రట్టు చేసిన విషయం తెలిసిందే. ధనార్జనే ధ్యేయంగా నగరంలో కొందరు బార్ల నిర్వాహకులు ఇలాంటి కల్తీ మద్యం విక్రయాలకు పాల్పడుతున్నట్లు నగరంలోని ట్రూప్స్ బార్ ఘటనతో మరోసారి రుజువైంది.





# నకిలీ ముఠా గుట్టురట్టు

- మున్సిపల్ సిబ్బంది సహకారంతో బర్త్ సర్టిఫికెట్లు
- ఓల్డ్‌డేట్ బాండ్ పేపర్లతో నకిలీ పత్రాలు
- 571 డాక్యుమెంట్లలో 280 నకిలీ సేల్‌డీడ్స్
- ఆరుగురు నిందితుల అరెస్ట్
- వెబ్‌సైట్‌లో బాండ్ పేపర్ వివరాలు చూసుకోండి
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే యాదయ్య జన్మదిన వేడుకలు



**చేవెళ్ల మే (క్రైమ్ మిర్రర్):** చేవెళ్ల హ్యాట్రిక్ ఎమ్మెల్యే కాలే యాదయ్య పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ సభ్యులతో కలిసి చేవెళ్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చేవెళ్లలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. తన పుట్టినరోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కెజిఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 211 మంది రక్త దానం చేశారు. కెసిఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్యకు గజమాలతో స్వాగతం పలికారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి అభిమానులు కార్యకర్తలు నాయకులు, ప్రజా ప్రతినిధులు కేజీఆర్ గార్డెన్ కు

మిగతా 8లో

# నకిలీ ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నకిలీ పత్రాలతో బర్త్‌సర్టిఫికెట్లు, పాత తేదీల బాండ్ పేపర్లతో నకిలీ సేల్‌డీడ్స్, నకిలీ ఆదాయ తదితర ధ్రువీకరణపత్రాలు తయారు చేస్తున్న ముఠాను రాచకొండ ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. హయత్‌నగర్‌కు చెందిన తోట వెంకట భాను ప్రకాశ్, ఆయన భార్య సాగరిక సరూర్‌నగర్‌లోని ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో సాత్విక్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో డీటీపీ ఆపరేటింగ్ పనులు నిర్వహిస్తున్నారు. వీళ్లకు లైసెన్స్‌డ్ స్టాంప్ వెండర్ అయిన హయత్‌నగర్‌కు చెందిన అడ్డగూడూరు చంద్రశేఖర్, ఆయన కొడుకు అనిల్ పరిచయమయ్యారు. గతంలో పలు కేసుల్లో అరెస్ట్ అయిన పాత నేరస్తుడు సిటీ సివిల్ కోర్టులో డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేసిన సయ్యద్ ఫిరోజ్ అలీ, నకిలీ బర్త్ సర్టిఫికెట్లు తయారు చేసే అంబర్‌పేట్‌కు చెందిన ఎండీ జలీల్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరికి తోడు పరారీలో ఉన్న నల్గొండకు చెందిన పులుసు మల్లేశ్‌గౌడ్, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే ప్రవీణ్, నార్సింగి మున్సిపాలిటీ ఉద్యోగి దుద్దు సుధాకర్‌కుమార్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్‌లో పనిచేసే ముదస్సిర్ జత కట్టారు. నకిలీ స్టాంప్ పేపర్లు, పాత తేదీలలో ఉన్న బాండ్ పేపర్లు ఒకరు సమకూరిస్తే , వాటితో పాత డేట్‌లో సేల్ డీడ్‌లు తయారు చేయడం, సేల్ ఆఫ్ అగ్రిమెంట్స్ తదితర పనులకు డాక్యుమెంట్లు తయారు చేస్తున్నారు. ఆయా డాక్యుమెంట్లలో సంతకాలు చేసి, స్టాంప్‌లు వేసేందుకు డాక్టర్లు, స్టాంప్ వెండర్లు, నోటరీలకు సంబంధించిన పలువురి పేర్లతో నకిలీ రబ్బర్ స్టాంప్‌లు తయారు చేయించి వాడుకుంటున్నారు. నకిలీ పత్రాలను తయారు చేస్తూ ఒక్కొక్కరి వద్ద రూ. 5 వేల నుంచి రూ 20 వేల వరకు వసూలు చేస్తుంటారు.దవిశ్వసనీయ సమాచారంతో ఎల్బీనగర్ ఎస్‌ఓటీ అదనపు డీసీపీ షేక్ హుస్సేన్, ఏసీపీ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి బృందం తోట భానుప్రకాశ్ ఎంటర్‌ప్రైజెస్‌లో సోదాలు నిర్వహించడంతో 571 డాక్యుమెంట్లు లభించాయి, అందులో 280 నకిలీ సేల్ డీడ్స్ ఉన్నట్లు గుర్తించారు. కామారెడ్డి, నార్సింగి, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీల నుంచి పలు బర్త్‌సర్టిఫికెట్లు జారీ కాగా వాటికి సమర్పించిన దవాఖానల డాక్యుమెంట్లు ఫేక్ అని నిర్ధారించారు.

## హ్యాట్రిక్ ఎమ్మెల్యే యాదయ్య జన్మదిన వేడుకలు

చేరుకొని తమ అభిమాన నాయకుడిని కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వచ్చిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఎమ్మెల్యే విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో భారీగా పెక్సీలు ఏర్పాటు చేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మీ ప్రేమ ఆప్యాయతలు ఇలాగే నాపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

**ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**

చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పుట్టినరోజు వేడుకలను నాయకులు కార్యకర్తలు అభిమానులు కేజిఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యాదయ్య పుట్టినరోజు వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని యాదయ్యను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యాదయ్య నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు మరింత సేవా చేయాలని వారు ఆకాంక్షించారు.

# నగరంలో నకిలీ మద్యం విక్రయం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కల్తీ మద్యం విక్రయాలు హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని చాలా బార్లలో జరుగుతున్నట్లు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. బార్లలో మద్యం తాగుతున్నప్పుడు లిక్కర్ నాణ్యతపై ఏదైనా అనుమానం కలిగి ప్రశ్నిస్తే నిర్వాహకులు దౌర్జన్యాలకు దిగడం, దాడులకు పాల్పడటం వంటి చర్యలకు దిగుతున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. మరోపక్క గ్రేటర్, శివారు ప్రాంతాల్లో ఉన్న కొన్ని బార్లలో మొదటి ఒకటి రెండు పెగ్గులు సరిగ్గానే పోసినా, ఆ తరువాత పెగ్గులన్నీ కల్తీనే అనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే మద్యం మాఫియాలు ధనార్జన కోసం విక్రయించే కల్తీ మద్యం వల్ల మద్యం ప్రియుల ఆరోగ్యానికి ముప్పు తప్పదంటున్నారు వైద్యనిపుణులు. కల్తీ మద్యం వల్ల కొన్ని సార్లు ప్రాణాలు కూడా పోయే ప్రమాదం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా బార్ లైసెన్స్‌ను రెన్యువల్ చేయించకపోవడమే కాకుండా కల్తీ మద్యం దందా నిర్వహిస్తున్న ట్రూప్స్ బార్ అండ్ రెస్టారెంట్ ఓ యూత్ కాంగ్రెస్ నాయకుడిదిగా ప్రచారం జరుగుతోంది. లింగంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో ఉన్న 'ట్రూప్స్ బార్'కు సంబంధించిన లైసెన్స్‌ను నిర్వాహకులు రెన్యువల్ చేయించుకోలేదు. అంతేకాకుండా మద్యం డిపోల నుంచి మద్యాన్ని కూడా తీసుకోకుండానే బార్‌ను మాత్రం నిర్వహిస్తున్నారు. మద్యం తీసుకోకుండా బార్‌ను ఎలా నిర్వహిస్తున్నారనే అనుమానంతో రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ తన బృందంతో కలిసి గురువారం రాత్రి ట్రూప్స్ బార్‌పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా ఖరీదైన మద్యం బాటిళ్లలో చౌక ధర కలిగిన మద్యాన్ని కలుపుతున్న కూకట్‌పల్లికి చెందిన సత్యనారాయణ, పునిత్ పట్నాయక్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులు రూ. 2690 ఖరీదైన 'జెమ్‌సన్' మద్యం సీసాలో వెయ్యి రూపాయల ఖరీదైన 'ఓక్స్ మిత్' మద్యాన్ని గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని వైన్‌షాపుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల విచారణలో వెల్లడైంది. ఖరీదైన మద్యం బాటిళ్ల సీల్‌ను అనుమానం రాకుండా తీసి, అందులో నుంచి సగం మద్యాన్ని మరో సీసాలోకి నింపి, ఆ సగం సీసాలో నీరు, చౌక ధర గల మద్యాన్ని నింపుతున్నట్లు విచారణలో నిందితులు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు.

**రూ.1.48 లక్షల విలువైన మద్యం సీజ్..**

ఈ దాడుల్లో రూ.1.48లక్షల విలువ గల 75 కల్తీ మద్యం బాటిళ్లు, 55 ఖాళీ మద్యం సీసాలను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బార్ లైసెన్స్ యజమాని ఉదయ్‌కుమార్‌రెడ్డి, కల్తీ మద్యం తయారు చేసిన మేనేజర్ సత్యనారాయణ రెడ్డి, బార్ ఉద్యోగి పునిత్ పట్నాయక్ లపై కేసు నమోదు చేసి, షోకాజ్ నోటీసు జారీ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. కాగా కల్తీ మద్యం కేసును ఛేదించిన రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్, సీఐ సుభాశ్ చందర్ రావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, అఖిల్ , కానిస్టేబుళ్లు సుధాకర్ , కిషన్ , శ్రీనివాస్ , సుదీప్ రెడ్డి, పెంటారెడ్డి, దుర్గ శ్యామ్ ప్రసాద్‌లను ఆబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ దశరథ్ , అసిస్టెంట్ కమిషనర్ కిషన్ అభినందించారు.

# రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు





**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , మే 16 ,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ ,విధానాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంత రాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలనీ అన్నారు . భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాల ను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, డిప్యూటీ తహసీల్దార్లు మల్లేశం, ఆదర్శకుమార్, బాలాజీ ఇతర రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం

- రహదారులపై కూలిన చెట్లు విద్యుత్ స్తంభాలు





**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలో ఈదురు గాలితో కూడిన భారీ వర్షం కురిసింది ఫలితంగా చెట్లు విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి రాకపోకలకు ఆటంకం కలిగింది ఇండ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజల అవస్థలు పడ్డారు గాలి బీభత్సం వల్ల ఇంటి పైకప్పులు ధ్వంసం అయినాయి పిడుగుపాటుతో బర్రెలు మృతి చెందాయి మండలంలోని వివిధ గ్రామంలో అకాల వర్షానికి ఐకెపి సెంటర్ల వద్ద తడిసిపోయి వడ్ల కుప్పలను సందర్శించిన బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పింగిలి విజయరెడ్డి మాట్లాడుతూ రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వము కాలయాపన చేస్తుందని నెలలు గడుస్తున్న వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వము చోద్యం చేస్తుందని అన్నారు వర్షాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వము పట్టించుకోవడంలేదని అన్నారు ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలను పూర్తిచేయాలని అన్నారు

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అవినాష్ రెడ్డి బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ కార్తిక్ యాదవ్ సాయి యాదవ్ అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆపద సమయంలో బీమా కుటుంబానికి ధీమా...!

- తెలంగాణ గ్రామీణ బ్యాంకు హైదరాబాద్ రీజనల్ మేనేజర్ వెంకటరాం రెడ్డి...!
- కుటుంబ సభ్యులకు రూ. 20 లక్షల భీమా డబ్బులు అందజేసిన రీజనల్ మేనేజర్...!




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు బ్యాంకు సేవలతోపాటు,బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు హైదరాబాద్ రీజనల్ మేనేజర్ వెంకటరాం రెడ్డి అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులు చినమల్కు అమరేందర్ భార్య అనితకు బీమా ద్వారా వచ్చిన రూ.20లక్షల ప్రమాద బీమా చెక్కును హైదరాబాద్ రీజనల్ మేనేజర్ వెంకట రాంరెడ్డి అందజేసి మాట్లాడారు.ఆపద సమయంలో బీమా( ఇన్సూరెన్స్) కుటుంబానికి ధీమాగా ఉంటుందన్నారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎల్లకొండ ఖాతాదారులు చినమల్కు అమరేందర్ తమ బ్యాంకులో ఖాత కలిగి ఉండటంతోపాటు ప్రమాద బీమా చేయించుకున్నారు.వారు ప్రమాదంలో మరణించడంతో వారి భార్య అనితకు బీమా ద్వారా వచ్చిన రూ.20లక్షల ప్రమాద బీమా సొమ్ము చెక్కును అందజేశామని చెప్పారు.ఖాతాదారులు బ్యాంకుల సేవలు,ఇన్సూరెన్స్ పథకాలను వాడుకోవడం వల్ల పరోక్షంగా కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్-2 రీజనింగ్ బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్,ఎస్బిఐ జనరల్ బిడియం మౌలాన, బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవిత కేంద్ర్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



**చండూరు, క్రైమ్ మిర్రర్:** ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కై ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, చండూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రం స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం జడ్పీహెచ్ఎస్ లో ఉన్న గదిలో భవిత కేంద్రం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. కాగా గది ముందు భాగంలో ఉన్న వరండా కు సైతం గ్రిల్స్ పెట్టించి గది లా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ర్యాంప్ ,టాయిలెట్స్, రైలింగ్, తాగునీరు వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలని, అంతేకాక వారికి తగ్గట్టుగా కృత్యాధార పద్ధతిలో బోధన ఉండేలా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు రెండు, మూడు లారీలను ఏర్పాటు చేసి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు ను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సమస్యలు లేవని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కలెక్టర్ వెంట చండూరు ఆర్డీఓ శ్రీదేవి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎంఈఓ సుధాకర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.



# బొందుగుల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన

- మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**రాజపేట,మే 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బొందుగుల గ్రామంలోని గోధుమ కుంటకు చెందిన టిఆర్ఎస్ యువజన నాయకులు అక్కినపల్లి కృష్ణారెడ్డి తండ్రి అక్కనపల్లి రామ్ రెడ్డి, డొంకెన అశోక్, గోపగాని నాగమణి ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్,మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు, మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పుప్పాల సిద్దులు, ఇప్ప వెంకటయ్య,టిఆర్ఎస్ యువజన నాయకులు గోల్లూరి శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అంజిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

- జిన్నారం మండల హిందూ సంఘాల నాయకులు

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలో గత నెలలో చోటుచేసుకున్న వివాదాల్లో గ్రామానికి చెందిన 30 మంది హిందువులపై కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంలో అరెస్టైన వారిని అన్ని విధాలుగా అండగా నిలవడంతో ఎమ్మెల్సీ అంజి రెడ్డికి జిన్నారం హిందూ సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంజి రెడ్డి అరెస్టైన ప్రతి ఒక్కరిని బెయిల్ పై విడుదల చేయించేందుకు ప్రయత్నించి, వారి కుటుంబాలను స్వయంగా పరామర్శించారు. ఇచ్చిన హామీ ప్రకారం అన్ని రకాల సహాయ సహకారాలు అందించినట్లు గ్రామస్తులు చెప్పారు. ఈ సంఘటనకు సంబంధించి జిన్నారం, శివాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఎమ్మెల్సీ అంజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిస్తూ ధన్యవాదాలు తెలిపారు.





# తెలంగాణ జానపద కళాకారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోపి రజక

**హుజుర్ నగర్, మే 16(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ జానపద కళాకారుల అకాడమీ ఏర్పాటు చేసి 500 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మురళీధరరావు దేశ్పాండే కోరారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం సోహెబ్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం సాంస్కృతిక సంస్థలచే చర్చా వేదిక ఆధ్వర్యంలో మురళీధరరావు దేశ్పాండే అధ్యక్షతన ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే బెల్లా నాయక్, కటకం మృత్యుంజయం, జానపద కళల విశ్లేషకులు జయధీర్ తిరుమలరావు, డాక్టర్ అంబటి సురేందర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ జానపద కళాకారులకు ఉద్యోగ అవకాశాలు,గుర్తింపు కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత వైద్యం, విద్య, జీవిత బీమా బరోసా, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. జానపద కళాకారులు సమాజ శోధన శక్తులుగా, చరిత్ర కారులని కొనియాడారు. కార్యక్రమంలో 33 జిల్లాల కళాకారులు, కళా విద్వాంసులు, కళా పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# హుజుర్ నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనన్న కొడుకు పెళ్లికి హాజరైన గోపి రజక

**హుజుర్ నగర్, మే 16(క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ ద్వితీయ పుత్రుడు గూడెపు అనీల్ వివాహం భావన తో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం, నిమ్స్ నర్సిములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు,బంధుమిత్రులు హాజరయ్యారు.



# గుండాల మండలంలో ఈదురు గాలులతో కురిసిన వర్షానికి భారీ నష్టం వాటిల్లింది

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని వివిధ గ్రామాలలో ఐకెపి పిఎస్సిఎస్ సెంటర్లో ధాన్యం కొనుగోలు సెంటర్లో నిల్వ ఉన్న ధాన్యం పూర్తిగా వర్షానికి తడిసి ముద్దయింది నిర్వాహకులు రైతులకు ఇయ్యవలసిన తాడిపత్రిలు రైతులకు అందియలేకపోయారు దీనికి తోడు దాన్యం కొనుగోలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నిర్వాహకులు ఇబ్బందుల్లో రైతులు వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడ్డారు వస్తాకొండూరు గుండాల గ్రామాల మధ్యన భారీ వృక్షం పడిపోవడంతో దాదాపుగా రాకపోకలు నిలిచిపోయాయి పదిగంటలు అనంతరం స్థానిక ఎంపీడీవో ఎస్సై వివిధ శాఖల అధికారులు అక్కడికి వెళ్లి రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్టును తొలగించారు తురకల శాపురం గ్రామంలో ఈదురుగాలుల దుమారాలకు ఇంటి పై కప్పు లేచిపోవడంతో ఇంటిలోని సామాన్లు పూర్తిగా తడిసి ముద్దయి నిలువ నీడ లేకుండా ఇబ్బందులకు గురయ్యారు దీనికి తోడు రామారం గ్రామంలో పిడుగుపాటుకు మలిపెద్ది బక్కారెడ్డి అనే రైతుకు సంబంధించిన రెండు పాడి గేదెలు పిడుగు పడి మరణించాయి వివిధ గ్రామాలలో విరిగిపడిన విద్యుత్ స్తంభాలు రాకపోకలకు ఇబ్బంది కలిగిన గ్రామస్తులు ఆయా శాఖల





అధికారులు సమన్వయంతో పనిచేసి శుక్రవారం సాయంత్రం లోపు ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను అందించి అనంతరం త్రాగునీరు అందించారు.

# అందాల పోటీలు అన్నం పెడతాయా?


- అన్నదాతను ఆదుకోండి...
- బిజెపి నాయకురాలు సాంబారి కళావతి...

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో నిర్వహిస్తున్న అందాల పోటీలు తెలంగాణా రాష్ట్ర ప్రజలకు ఏమైనా తిండి పెడుతాయా అని అదే వ్యయం దేశానికి వెన్నుముక అయిన రైతులపై వెచ్చిస్తే రాష్ట్ర ప్రజలకు మూడు పూటల తిండి పెడుతారని బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కోత కోసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసి యాభై రోజులు గడిచిన ఇంకా యాభై శాతం కూడా కొనుగోలు చేయలేదని ఒకపక్క అకాల వర్షాలకు రైతులు పండించిన పంట నీటి పాలు నేల పాలు అయితే పట్టించుకునే నాథుడే లేదని అన్నారు. వేద భూమి కర్మ భూమి అయినా భారతదేశంలో స్త్రీమూర్తిని దేవత స్వరూపంలో కొలుస్తారని ఇలాంటి పవిత్ర భారతదేశంలో అందాల పోటీలు నిర్వహించి సొమ్ము చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు పురుగుల అన్నం పెట్టే ప్రభుత్వం అందాల పోటీలో పాల్గొనే వారికి ఒక్కొక్కరికి ఒక్క పూట భోజనానికి ఖర్చు



చేయడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించారు. అందాల పోటీలు నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఒక్క పైసా కూడా భారం పడదని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం వల్లనే స్పాన్సర్స్ ముందుకు రావడం లేదని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. అందాల పోటీకి పెట్టే ఖర్చులు మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు వెచ్చించాలని సూచించారు. జైశ్రీరామ్ అంటే అన్నం దొరుకుతుందా అని హిందూ ధర్మాన్ని హేళన చేసిన ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రపంచం అందాల పోటీలో పాల్గొనడానికి వచ్చిన వారిని గుళ్ళు గోపురాలు ఎందుకు తిప్పుతున్నారో సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందాల బామల కాల్లు ప్రభుత్వం తెలంగాణా ఆడపడుచుల చేత కడిగించి తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవాన్ని అందాల బామల కాళ్ళ ముందు తాకట్టు పెట్టిందని విమర్శించారు..

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం



**కూకట్ పల్లి, మే 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అడ్వకేట్ సిహెచ్ అర్చన శ్రీనివాస గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ వారితోపాటు దానబోయిన మాధవి నర్సింగ రావు పటేల్, మమత పటేల్, నోముల శ్రీనివాస్ నేత, లలితా రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఆనంద్ పటేల్ తదితరులు కలిసి శాలువతో సత్కరించి నూతన కమిటీ సభ్యులను అభినందించి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని అన్నప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతిభ అవార్డులకు ఆర్యవైశ్య విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

- అవోప మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల నాగరాజు



**కూకట్ పల్లి, మే 16 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్ జిల్లాకు చెందిన ఆర్యవైశ్య విద్యార్థులు ప్రతిభ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవొపా) జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . 2024 ..25 వ సంవత్సరంలో ఎస్ఎస్సి లో 90 శాతం మార్పులు సాధించిన విద్యార్థులతో పాటుగా ఇంటర్మీడియట్ లో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈనెల 25 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అవొపా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన విద్యార్థులందరికీ ప్రతిభ అవార్డులు అందజేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9703050009 (సురేష్ ) ను సంప్రదించాలని నాగరాజు తెలియజేసారు.

# టాడ్ ఏరోస్పేస్ కంపెనీ చట్ట విరుద్ధంగా వ్యవరస్తుంది

- కంపెనీ పై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలి
- పారిశ్రమిక ప్రాంతం లో టాడ్ ఏరోస్పేస్ కార్మికులు బిక్షటన చేస్తూ కార్మికుల నిరసన
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

**కూకట్ పల్లి, మే 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రశాంత్ నగర్ లోని టాడ్ ఏరోస్పేస్ కంపెనీ కార్మికులు వారికీ లేబర్ అధికారులు న్యాయం చెయ్యాలని పారిశ్రమ ప్రాంతం లో బిక్షటన చేస్తూ నిరసన చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన కార్మికుల తరువున మాట్లాడుతూ కార్మికులు టాడ్ ఏరోస్పేస్ కంపెనీ లో దాదాపు గా 12 సం. లుగా పని చేస్తున్న కార్మికులు తమ జీతాలు పెరగాలి, యాజమాన్యం జీతాలు అడిగిన పెంచడం లేదు అని యూనియన్ పెట్టినందుకు కక్ష కట్టి యూనియన్ లో ప్రధాన బాధ్యత లు ఉన్న వ్యక్తులను వేరే రాష్ట్రనికి బధిలి చేస్తాం అని యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తుంది. వారికీ మద్దతుగా ఉన్న 2వ్యక్తులను కూడా ఉద్యోగం లోకి రావొద్దు అంటూ యాజమాన్యం మొండిగా వ్యవరిస్తుంది. టాడ్ ఏరోస్పేస్ కంపెనీ పై లేబర్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కార్మికులకు న్యాయం చేయ్యాలని లేబర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో కార్మికులు యూనియన్ ప్రధాన కార్యదర్శి కుమార్, గణేష్, రహీమ్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి లో 400 సంవత్సరాల చరిత్ర గల సీతారామచంద్ర స్వామి దేవాలయం

- నూతన కమిటీ సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం
- హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి, మే 16 (క్రైమ్ మిర్రర్) :** శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నూతన కమిటీ సభ్యుల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం అంగరంగ వైభవంగ నిర్వహించారు .దేవాదయ శాఖ అధికారులు నూతన సభ్యులకు నియామక పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పట్నం సునీతా మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నియోజకవర్గం సీనియర్ నాయకులు, సత్యం శ్రీరంగం, సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, సాదు ప్రతాప్ రెడ్డి, దండుగుల యాదగిరి, తూము వేణు, తూము సంతోష్, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులుగా మాధవరం శ్రీనివాస రావు (టాకిల్) మేకల సుదర్శన్, తీగల కృష్ణారావు, గుత్తికొండ వెంకట్ రావు, చెదురువల్లి శ్రీనివాస్, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, ముసలి బాలరాజ్, అరిగే శ్రీనివాస్, గొండ్లలా రవీందర్ గౌడ్, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషుపాక నాగమణి, యంజాల సుజాత నియమితులైనారు. కూకట్పల్లి గ్రామం పెద్దాయన చింతపట్ల హనుమంతరావు హాజరై నూతన సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల దేశాల్, మేకల రమేష్, గూడెపు నాగరాజు, సంజీవ రావు, గోవింద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం టీటీఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంతకాల సేకరణ

- ప్రమోషన్లకి అడ్డుగా ఉన్న ఆడక్యసి రద్దు చేయాలి



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్స్ కి అడ్డంకిగా ఉన్న ఆడక్యసి రద్దు చేయాలని డిమాండ్ చేస్తు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంతకాల సేకరణ నిర్వహించారు. శుక్రవారం నాడు హార్వెస్ట్ ఉన్నత పాఠశాల ఖమ్మం యందు భోజన విరామ సమయంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం టీఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆడక్యసి ని రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ టీఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ 2004లో జారి చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 2 యందు ఆడక్యసి అనే పదమును చేర్చి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు మెరిట్ ఉన్నా కూడా రోస్టర్ పాయింట్లకు పరిమితం చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సర్వీస్ మొత్తం కూడా ప్రమోషన్స్ రాకుండా చేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసినారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ కు వ్యతిరేకంగా ఉన్న అడక్వసి అనే పదము వెంటనే తొలగించాలని డిమాండ్ చేసినారు. ప్రమోషన్స్ యందు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయం పైన నిరసన వ్యక్తం చేస్తూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంతకాల సేకరణలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రం యందు కార్యక్రమాన్ని నిర్వహించినామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్య మంగ్య నాయక్ రాష్ట్ర కోశాధికారి శ్యామ్ లాల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి సీతారాములు జిల్లా కార్యదర్శి రమేష్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు దాసరి మహేంద్ర జిల్లా నాయకులు మోహన్ వీరన్న బావ్ సింగ్ వెంగళరావు శ్రీను బీమ్ సింగ్ లక్ష్మ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సంఘీభావం తెలిపిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, మే 16 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "టిఏడి ఏరో స్పేస్ ఫాస్టనర్స్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో గత కొన్ని సంవత్సరాల నుంచి కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులు కుమార్, భాస్కర్, రహీం, బాబురావు, జ్ఞానేశ్వర్, సత్యనారాయణరెడ్డి, వినేష్, కార్మికులు నూతనంగా (ఐఎన్ టి యు సి) యూనియన్ పెట్టడంతో కంపెనీ యాజమాన్యం కార్మికులను బయటకు పంపడం జరిగింది. కొన్ని రోజుల నుంచి కంపెనీ ముందు కూర్చొని స్ట్రైక్ చేస్తున్నారు. కార్మికులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటూ అందరితో నిత్యం కార్మికుల కోసం ఎంత దూరమైనా వెళ్లి న్యాయం చేయడమే నా లక్ష్యం అంటూ, బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్మికులకు అండగా ఉంటా అని కార్మికులకు మనోధైర్యం చెప్పి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా ,రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు

- పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తాయని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు



పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.

**సరిహద్దు చెక్ పోస్టులు**

పాలడుగు (వైరా) భస్వాపూరం క్రాస్ రోడ్డు (కొణిజర్ల )హనుమాన్ తండా (కల్లూరు )వెంకటగిరి క్రాస్ రోడ్డు (ఖమ్మం రూరల్) సుబ్లేడ్ క్రాస్ రోడ్డు (తిరుమలాయపాలెం ) పాలేరు సింగరేణిపల్లి ప్లాజా (కూసుమంచి )వల్లభి (ముదిగొండ ) పి ఆర్ వో

## తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 11వ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** టిటిడిసి హాల్ హవేలీ రెస్టారెంట్ ఎదురుగా వైరా రోడ్ ఖమ్మం నందు మే 22 న జరిగే తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 11వ మహాసభను పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం నిర్వహిస్తున్న మహాసభ కార్యక్రమాలు సంఘ బాధ్యుల అంకిత భావాన్ని చాటి చెబుతున్నాయని అన్నారు, గ్రామీణ వైద్యులకు తన అభినందనలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జానీ మియా లతోపాటు వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్, సంఘ జిల్లా నాయకులు అఫ్జల్ మియా, మన్సూర్ అలీ, ఇస్సాక్ పాషా, సుల్తాన్ బాబా, నాగుల్ మీరా, సోందుమియా, అహ్మద్, ఆశ, చాంద్ పాషా మహమ్మద్,ఖాసీం, అమీర్, శ్రీరామ్ గిరి జానీ, సహజహాన్, ఇమామ్, సైదా, ఖలీల్, మహిమూద్, యాసీన్, రహీం,హామీద్ అలీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## అక్రమ సంబంధంతోనే హత్య



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలంలోని సంగెం గ్రామ పరిధిలో గల భీమలింగం వద్ద సింగన్నగూడెంకు చెందిన బేరు సురేష్ (45) అనే కార్మికుడి అనుమానాస్పద మృతిని పోలీసులు చేదించారు. ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి కుకుదల జితేందర్ రెడ్డి వలిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడ్ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సందర్భంగా మృతుడి భార్య బైరు మంగకు పల్లెర్ల స్వామి అనే వ్యక్తితో ఆమె అక్రమ సంబంధం పెట్టుకోగా తమకు అడ్డు వస్తున్నాడని హత్య చేసి భీమలింగం వద్ద గల మూసిలో పడవేశారని గుర్తించి ఇరువురిని భువనగిరిలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రెండు రోజుల్లోనే కేసును చేదించడం పట్ల ఎస్ ఐ యుగంధర్ గౌడ్ ని, పోలీస్ సిబ్బందిని అభినందించారు.



## పేదోడికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- 40మందికి చెక్కులను అందజేసిన కె.ఎల్.ఆర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ ఇచ్చామని, అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కొనియాడారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 40మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కేఎల్ఆర్ అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేని వారికి చికిత్స అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని, తుక్కుగూడ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ పెట్టి సీఎంఆర్ఎఫ్ లను పార్టీలకు అతీతంగా మానవతాధృక్పథంతో అందరికీ అందేలా చేస్తున్నామని కిచ్చెన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రోగులు, వారి బంధువులు పాల్గొన్నారు. ఉచితంగా సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ నేతకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి గేదెల మృతి

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో వారం క్రితం ఈదురు గాలులతో వ్యవసాయ బావులకు వెళ్లే విద్యుత్ వైర్లపై చెట్టు పడి విద్యుత్ స్తంభాలు విరిగి కింద పడగా శుక్రవారం ఉదయం అనుకోకుండా కొత్త రవీందర్, వరాల సంపత్, కత్తి లచ్చయ్యకు చెందిన మూడు గేదెలు అటువైపు మేతకు వెళ్లగా కిందపడి ఉన్న వైర్లకు తగిలి విద్యుత్ సరఫరాతో అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలిసిన వెంటనే పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అక్కడికి వెళ్లి రెవిన్యూ, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా మోకపైకి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, విద్యుత్ లైన్మెన్ రామ్ సంజీవ్ గారు వచ్చి పరిశీలించి పంచనామా నిర్వహించారు.గేదెలు మృతి చెందిన బాధిత రైతులు అక్కడికి వచ్చిన అధికారులతో ఒక్కో గేద విలువ 80,000 రూపాయల వరకు ఉంటుందని ప్రభుత్వం ద్వారా పూర్తిగా వాటికి సరిపడా ఆర్థిక సహాయం అందించాలని కోరారు.







## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గైని.రాములు,పిల్లల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు హాజరై పిల్లలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వొకెట్ రాంరెడ్డి,జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్రోజ్,పిట్లం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్,నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖర్జున్,అల్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ నాగిరెడ్డి,నాయకులు గోసాయిపల్లి మలేష్,గైని.శ్రీనివాస్,గైని.హన్మాండ్లు,గైని.అంబయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):**తాటి చెట్టు నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన ఘటన నూతనకల్ మండలం యడవెల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి గీత కార్మికుడు బంటు వెంకన్న రోజు మాదిరిగా తాటిచెట్టు ఎక్కాడు.గెల గేస్తు తిరిగే క్రమంలో కాలిజారి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన గ్రామస్థులు చికిత్స నిమిత్తం అతడిని సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సొసైటీ చైర్మన్ బొడ్డు సైదులు ప్రభుత్వాన్ని కోరారు.



# నియోజకవర్గ అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి అంకితభావంతో పని చేశారు

**దేపా భాస్కర్ రెడ్డి బురద జల్లే ప్రయత్నం మానుకోవాలి : రామిడి రామిరెడ్డి**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి అంకితభావంతో పని చేశారని అటువంటి నేతపై దేపా భాస్కర్ రెడ్డి బురద జల్లే ప్రయత్నం మానుకోవాలి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి తెలిపారు. ఈ విషయంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామిడి రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు దేపా భాస్కర్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అనేక నిధులను సమకూర్చి అభివృద్ధి సాధించిన ఘనత గలవారని, దేపా భాస్కర్ రెడ్డి తెలియని విషయాలపై బురద జల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదమని, స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడే ముందు, కాంగ్రెస్ పార్టీ తమ నాయకులను గెలిపించగల సామర్థ్యం ఉందా అన్నదానిపై తేల్చాలని సవాల్ విసిరారు. ప్రోటోకాల్ గురించి మీరు మాట్లాడుతున్నారా ఒకసారి వార్తాపత్రికలు చదవండి వీడియోలు చూడండి ఆరోజు ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో ప్రోటోకాల్ హొదాలో ఎవరెవరు ఉన్నారని తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అలానే, కేఎల్ఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏ హొదాతో పంపిణీ చేస్తున్నారో ప్రస్తావించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒక్కటీ అమలు కాలేదని, రైతులకు ఇచ్చిన హామీలన్నీ



అడియాసలుగానే మిగిలిపోయాయని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సబితా ఇంద్రారెడ్డి పేదల అభివృద్ధికి అంకితభావంతో పని చేశారని, కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు ప్రజలు అసలు విలువ ఇవ్వడంలేదని, రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, భీమిలి జంగారెడ్డి, డిపాల్లాల్ చౌహన్, సాజిత్, రామ్ నరసింహ గౌడ్, సామ సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బుర్ర మాధవరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుర్క కాశ కార్మికుల సమస్యలపై మాజీ మంత్రి హరీష్ రావు కి వినతి పత్రం అందజేసిన బడేసాబ్

**హైదరాబాద్,మే 16(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ తుర్క కాశ కార్మికుల సమస్యలను ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీలో గళం విప్పి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మాజీ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నీ హైదారాబాద్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం బడేసాబ్ హరీష్ రావు తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మికులు అతి పేదరికంలో ఉండి బండలు కొట్టుకుంటూ జీవితాన్ని అనుభవిస్తు కుటుంబాన్ని పోషించుకుంటూ కాలం వెళ్లదీసుకుంటున్నారు అని అన్నారు. వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం అసెంబ్లీ సమావేశాలలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మీ గలాన్ని విప్పి మా తుర్క కాశ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తన్నీరు హరీష్ రావునీ కోరడం జరిగింది.తుర్క కాశ సమస్యలు విన్న మాజీ మంత్రి హరీష్ రావు బడేసాబ్ తో



మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాలలో తుర్క కాశ కార్మికుల సమస్యలపై మా గొంతు విప్పి కార్మికులకు కార్మిక కుటుంబాలకు అభివృద్ధి జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు షేక్ పాషా, పుర్లకుంట జానీ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో శుక్రవారం సాయంత్రం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పిట్లం మండల మరియు నిజంసాగర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్కులో గాయపడి బాలుడి మృతి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓపెన్ పార్కులో సరదాగా ఆడుకుంటున్న సమయంలో గాయపడి ఐదేళ్ల బాలుడు చనిపోయాడు. మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడా లోని దాసరి నారాయణ కాలనీకి చెందిన న్యారీతి నిఖిల్ వయస్సు 05 సంవత్సరాలు తన బస్తీ పిల్లలతో కలిసి రోజు మాదిరిగ తన ఇంటి దగ్గర ఉన్న మంత్రాల చెరువు కట్ట పై ఉన్న పార్కులో ఆడుకుంటుండగా అక్కడ ఉన్న ఓపెన్ జిమ్ లోని ఎయిర్ స్వింగ్ ఇనుప కడ్డి నిఖిల్ మీద పడి గాయాలు కావడంతో స్థానికులు వెంటనే దగ్గరలోని నిర్మల హాస్పిటల్ తీసుకెళ్లి అక్కడి నుండి ఒవైసీ హాస్పిటల్ తీసుకెళ్లగా డాక్టర్లు పరీక్షించి నిఖిల్ అప్పటికే మరణించినట్లు తెలిపినారు, మృతుడు తండ్రి న్యారీతి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు మీర్పేట్ పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు.

## డెంగ్యూ నివారణ కోసం ర్యాలీ




**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతనకల్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ డే సందర్భంగా ర్యాలి నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లిఖిత్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వను లేకుండా చూడాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే టైగర్ దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా ( తొక పురుగులు) లేకుండా చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్,తారమ్మ,అరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన అధికారుల

**పిట్లం క్రైమ్ మిర్రర్:**పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పిట్లం మండల ఎంపీడీవో కమలాకర్,ఎంపీఓ,గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగరాజు భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాం రెడ్డి,మద్దెల చెరువు పంచాయతీ కార్యదర్శి రవి,ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## తంగడపల్లి లో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం





**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తంగడపల్లి గ్రామంలోని వార్డ్ ఆఫీస్ వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం పాల్గొని మాట్లాడుతూ... వరిలో, పత్తి పంటలలో తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. రసాయన ఎరువులను కొనుగోలు చేసిన తర్వాత రసీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. అలాగే రైతులకి మండల వ్యవసాయ అధికారుల యొక్క సలహాలను సూచనలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శాస్త్రవేత్తలు డా. కృష్ణ మాట్లాడుతూ... వరిలో నూతన వంగడాలను వాడాలని అందులో కె ఎన్ ఆర్ - 1638, ఆర్ ఎన్ ఆర్ -15048, నాలుగు నెలల పంటకాలం కలిగిన రకాలను వాడాలని సూచించారు. వరికి యూరియాను మూడు దఫాలుగా వేయాలని, పత్తిలో నాలుగు దఫాలుగా వేయాలని సూచించారు. శాస్త్రవేత్త డా. స్పందన మాట్లాడుతూ... వరిలో సాగునీటిని అవసరం మేరకే వాడాలని, పిలక దశ వరకు ఆరుతడిగా నీటిని ఇవ్వడం వల్ల ఎక్కువ పిలకలు వచ్చి దుబ్బు ఎక్కువగా వచ్చి దిగుబడి కూడా అధికంగా వస్తుందని తెలిపారు. వీలైనంతగా పంట మార్పిడి చేసుకోవాలని అన్నారు. శాస్త్రవేత్తలు వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ఎరువులు పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి చెట్లను పెంచుట వరి, పత్తి, కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారం వివరించడం జరిగింది. చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... సీజనకు ముందే మహోత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామం, శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో తంగేడు, జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారు. ఇప్పటి పరిస్థితులుకు అనుగుణంగా జీలుగా, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలి అని అన్నారు. కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.


## కామ్రేడ్ చిట్యాల బుచ్చిరెడ్డి ఆశయాలను సాధిస్తాం

- నింగికెగసిన ఎర్రజెండా.. నేల రాలిన అరుణతార..
- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామ కామ్రేడ్ చిట్యాల బుచ్చిరెడ్డి గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు శుక్రవారం బుచ్చిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి సహచరుడు చిట్యాల బుచ్చిరెడ్డి అని అన్నారు. బుచ్చిరెడ్డి మరణించడం చాలా బాధాకరమని చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల బుచ్చిరెడ్డి చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో అనేక భూ పోరాటాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడిన సమరయోధుడు అని అన్నారు. చౌటుప్పల మండలంలో పార్టీ ప్రతిష్టకు ఎంతో కృషి చేశారని అన్నారు. క్రమశిక్షణకు, నిబద్ధతకు, నిస్వార్థ వ్యక్తి బుచ్చిరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు చీర్క సంజీవరెడ్డి, గోశిక స్వామి, అంతటి అశోక్, బండారు నరసింహ, బోయ యాదయ్య, మదార్, కందాల రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, చిట్యాల నంద, ఆదిమూలం నందీశ్వర్ తదితరులు పాల్గొని బుచ్చిరెడ్డి పార్తివదేహానికి నివాళులర్పించారు.

## సంకటహర చతుర్థి ప్రత్యేక పూజలు



**నిజాంపేట్, క్రైమ్ మిర్రర్:** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో సంకటహర చతుర్థి పర్వదిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకుడు సూరారం సందీప్ శర్మ గారిచే శ్రీ మహాగణపతి స్వామివారికి పంచామృత అభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పం, విశేషాది పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మహాగణపతి ఉత్సవ సమితి సభ్యులు బోట్ల తిరుపతి, గణపతి రావు, సందీప్, దార్కోల్ శ్రీనివాసరావు, విజయ భాస్కర్ రెడ్డి, మహిళా కమిటీ సభ్యులు పద్మ గౌడ్, జయంతి, రశ్మిత, సునీత, జ్యోతి, డివిజన్ లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్, యాదాద్రి భువనగిరి జిల్లా:** సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన నీళ్ల సాలమ్మ - కీర్తిశేషులు సత్తయ్య దంపతుల కుమారుడు రమేష్ గౌడ్ - రజిత దంపతుల వివాహము కొయ్యలగూడెం రిక్కల సత్తిరెడ్డి గార్డెన్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒట్టికోటి శేఖర్, వీరమల్ల పద్మయ్య గౌడ్, అంజయ్య గౌడ్, చిలుకూరు శీను, బల్గూరి శివ, దూసరి శ్రీశైలం గౌడ్, మారగోని శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.